

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

శుక్రవారం 28 నవంబరు 2025 పేజీలు 8


# గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి

**- ఎన్నికల పరిశీలకులు కాత్యాయని దేవి**

**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు, సెర్ప్ అదనపు సి.ఈ.ఓ కాత్యాయని దేవి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ బాబులతో కలిసి నోడల్ అధికారులతో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లను ఆమె సమీక్షించి సూచనలు చేశారు. జిల్లాలో మొదటి విడత ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను సమీక్షించారు. జిల్లాలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్ లు, వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు నియమించిన స్టేజ్ 1,స్టేజ్ 2 ఆర్.ఓ.లు, ఏ.ఆర్.ఓ. లకు,పి.ఓ., ఏ.పి.ఓలకు నిర్దేశిత సమయం ప్రకారం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని నోడల్ అధికారికి సూచించారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమై జేషన్ కు టీ.పాల్ సాఫ్ట్ వేర్ ద్వారా ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస సదుపాయాలు కల్పించాలని, ఇందుకు గాలి, వెలుతురు ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ లైన్ గ్రీవెన్స్ సెల్ ద్వారా ఎన్నికల నియమావళి అమలులో వచ్చే ఫిర్యాదులు పరిష్కారం చేయాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి మండలాలు, గ్రామాలకు



చేరిందా ఆరా తీశారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖతగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని,పోలింగ్ కేంద్రాలకు రూట్‌ల వారీగా పోలింగ్ సిబ్బంది,సామాగ్రి చేర్చేందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని అన్నారు. అభ్యర్థుల ఎన్నికలల్లో ప్రచార వ్యయం పర్యవేక్షణకు సహాయ ఎన్నికల వ్యయపరిశీలకులు తగినరిజిస్టర్‌లు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉల్లంఘనలు లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎస్.ఎస్.టి బృందాలు తనిఖీలు నిర్వహించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. మొదటి విడత నామినేషన్ల స్వీకరణ మండలాలు, నామినేషన్ల ఏర్పాట్లు, ఆర్వో,ఏ ఆర్వోల నియామకం, సిబ్బంది, ర్యాండమైజేషన్, శిక్షణ, సూక్ష్మ పరిశీలకుల

మిగతా 2లో

# లక్ష్యంతో శ్రమిస్తే విజయాలు వరిస్తాయి

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**- ఎప్సెట్, నీట్ స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** మహబూబ్‌నగర్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు ఉన్నత విద్యలో రాణించే అవకాశాలను మరింత చేరువ చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కీలక ముందడుగు వేశారు. ఎప్సెట్ మరియు నీట్ వంటి ప్రతిష్ఠాత్మక ఎంట్రెన్స్ పరీక్షలకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్స్‌ను విద్యార్థినులకు అందజేసి వారి భవిష్యత్తుకు బలమైన మార్గదర్శనం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్యే ఏ సమాజానికైనా పునాదిగా నిలుస్తుంది. ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా సరైన మార్గనిర్దేశం, కష్టపడి చదివే తత్వం ఉంటే ఏ ప్రైవేట్ విద్యార్థులకు తీసిపోని స్థాయిలో విజయాలు సాధించగలరు. గత సంవత్సరం ఫలితాల కంటే ఈసారి మరింత మెరుగైన ర్యాంకులు సాధించి మహబూబ్‌నగర్ జిల్లాకు గర్వకారణంగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో పయనీర్ కార్యక్రమం ద్వారా అందిస్తున్న ఈ స్టడీ మెటీరియల్స్ మరియు సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, లక్ష్యంపై స్పష్టతతో

మిగతా 2లో



# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలి

**- వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** తాడూర్‌మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సన్నరకం వరికి రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం కల్పించిన అన్ని వసతులను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియల రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు ప్రక్రియను చేపట్టిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా ఎప్పటికప్పుడు ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేసి వెంటనే రైతుల వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదులు అందకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వరి కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**గోపాలపేట సూర్య:** జిల్లాలో మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు ఆదేశించారు గురువారం గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ లో భాగంగా ఐదు మండలాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావడంతో మండల పరిధిలోని గోపాలపేట తాడిపర్తి బుద్ధారం పెద్దమందడి మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి వీరాయపల్లి గ్రామాల పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు వీరాయిపల్లిలో కలెక్టర్ తో పాటు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మల్లయ్య బట్టు ఎక్స్పెండిచర్ శ్రీనివాస్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు కేంద్రాల్లో పారం-1

మిగతా 2లో

# అపర తిరుపతి మల్దకల్ క్షేత్రం : శ్రీ విశ్వ వల్లభ తీర్థులు



**మల్దకల్ సూర్యన్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అపర తిరుప తిగా విలసిల్లుతున్నదనీ శ్రీమన్ మధ్వా చార్య పూల మహాసంస్థానం సోది రాజ మఠాధితులు పరమ పూజ్య



శ్రీ శ్రీ విశ్వ వల్లభ తీర్థులు అన్నారు. గురు వారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన స్వామీజీకి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి, అర్చకులు, భక్తులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. స్వామీజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులకు అనుగ్రహం చేసి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు స్వామీజీని ఘనంగా సన్మానించారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**గోపాల్పేట సూర్య:** మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన నాగన్న (50) అనే వ్యక్తి మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన నాగన్న మంగళవారం రోజు పురుగుల మందు తాగి ఉండటంతో కుటుంబ సభ్యులు గుర్తించి వనపర్తి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు

## లక్ష్యంతో శ్రమిస్తే విజయాలు వరిస్తాయి

(మొదటి పేజీ తరువాయి)

నిరంతరంగా శ్రమించాలని, క్రమశిక్షణతో చదివితే విజయాలు తప్పనిసరిగా మిమ్మల్ని వరిస్తాయని ఆయన వివరించారు. ఈస్టడీ మెటీరియల్స్ విద్యార్థినులకు కేవలం పుస్తకాలు కాకుండా, వారి కలలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే, బాలికల విద్యాభివృద్ధే సమాజ అభివృద్ధికి మూలమని పేర్కొంటూ, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలంటే సరైన విద్య, ఆత్మవిశ్వాసం అవసరమని స్పష్టం చేశారు. ప్రతిభను నిరూపించి, ఉన్నత చదువుల్లో ప్రవేశం పొందుతూ వైద్య, ఇంజనీరింగ్ రంగాల్లో సత్తా చాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కౌసర్ జహాన్, అధ్యాపక బృందం, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)



ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు ప్రతిరోజు నామినేషన్ స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజల్ మరొక వ్యక్తి మొత్తం ముగ్గురిని మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఎక్స్పెండిచర్ బుక్లెట్ ఇచ్చినప్పుడు ధ్రువీకరణ చేసి ఇవ్వాల్సి ఉంటుందని సూచించారు కలెక్టర్ వెంట తహసిల్దార్ తిలక్ రెడ్డి ఎంపీడీవో ఆయేష్ అంజుమ్ పెద్దమందడి తాసిల్దార్ పాండు నాయక్ ఎంపీడీవో తాళ్ల పరిణీత తదితరులున్నారు.

# కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ లకు ఓటు అడిగే హక్కే లేదు

## - బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు





**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పరిధిలోని చాగదోన గ్రామంలో గురువారం స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల లో భాగంగా మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ ఆదేశాల మేరకు వీర శేఖర్ గౌడ్ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్ రామచంద్ర రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల జిల్లా లో 255 గ్రామ పంచాయతీలలో అత్యధికంగా బిజెపి పార్టీ బలపర్చిన అభ్యర్థులు గెలుస్తారని అన్నారు. గ్రామలఅభివృద్ధి కేంద్ర ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి ఇచ్చింది లేదని అన్నారు. గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు అడిగే హక్కు లేదని గతంలో గ్రామ పంచాయతీ లకు ఒక్క పైసా నిధులు ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వక సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి లైట్లు, వైకుంఠధామాలు ,రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల సురేష్, మద్దెల బండ వీరన్న గౌడ్, నరసింహులు, ఈశ్వర్,చాగదోన బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్త్ పరిశీలించిన కోస్గి సీఐ సైదులు



**కోస్గి సూర్య న్యూస్:** కోస్గి సర్కిల్ పరిధిలోని కోస్గి, గుండుమల్, మద్దూర్, కొత్తపల్లి మండలాల్లో జరగనున్న గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ మరియు పోలీసు బందోబస్తు ఏర్పాట్లను కోస్గి సీఐ సైదులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ సైదులు మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ప్రజా భద్రతను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే, ఎన్నికల కమిషన్ సూచించిన ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ, నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు, అభ్యర్థులు శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని సీఐ సైదులు కోరారు. మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, కోస్గి ఏస్ఐ బాలరాజు నామినేషన్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

## కొండపల్లి గ్రామ సర్పంచ్‌గా సీడ్ కృష్ణా రెడ్డి ఏకగ్రీవం



**మల్దకల్ సూర్య న్యూస్:** గద్వాల మండలం కొండపల్లి గ్రామ సర్పంచ్ గా సీడ్ కృష్ణా రెడ్డి సామాన్యుడిగా ఉన్న వ్యక్తి గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలందరూ కలిసి గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ: గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో నావంతు కృషి నిరంతరం చేస్తానని ఆయన తెలిపారు.

## మొదలైన పంచాయతీ సమరం



**కోస్గి సూర్య న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కావడంతో పోటీపడేందుకు అభ్యర్థులు ఉవిళ్లురుతున్నారు.గురువారం నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలుకగానే పోటీ చేసేందుకు సన్నాహాలు చేసుకుంటు న్నారు. కోస్గి మండలంలో మొత్తం 14 గ్రామపంచయతి లలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ లో 19 మంది వివిధ గ్రామపంచాయతీ లలో నామినేషన్లు వేశారు.అధికార ,ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా ఎన్నికల సమరంలో నిలబడేందుకు పోటీ పడుతున్నారు.మొదటి రోజు మండలంలోని ముశ్రీఫా జనరల్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి భార్య బొల్లం లక్ష్మీ నామినేషన్ దాఖలు చేశారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

నియామకం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అన్ని వివరాలను తెలియజేశారు. అంతేకాక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఎన్నికల కోసం హెల్ప్ లైన్ గ్రీవెన్స్ సెల్,మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు,ఇతర నివేదికలను ఎప్పటికప్పుడు టి పోల్ ద్వారా పంపిస్తున్నామని తెలిపారు. అదే విధంగా సూక్ష్మ పరిశీలకుల నియామకానికి సంబంధించిన వివరాలను, పోలింగ్ కేంద్రాలు, సౌకర్యాలు తదితర వివరాలను తెలిపారు. సమావేశంలో జడ్.పిసి.ఈ.ఓ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సమావేశంకు ముందు ఎన్నికల పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి రాజాపూర్, రంగారెడ్డి గూడెం, నవాబ్ పేట్ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ వద్దకు వెళ్లి అక్కడ నామినేషన్ పత్రాలు, నామిషన్లు వేసే సందర్భముగా అభ్యర్థులు పాటించవలసిన సూచనలు, ఇతర నియమ నిబంధనల కాఫీలు, నామినేషన్ పత్రంతోపాటు సమర్పించాల్సిన ధ్రువపత్రాల వివరాలు పరిశీలించడమే కాకుండా హెల్ప్ డెస్క్‌లోని సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నామినేషన్ల స్వీకరించే ఆర్ఓ గదులను, మెటీరియల్‌ను, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ సందర్భంగా అనుసరిస్తున్న ప్రక్రియను అడిగి తెలుసుకుని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

**PUBLIC NOTICE**

It is hereby noticed to the general public that Eslavath Lalu S/o Kandiriya, resident of G B thanda shapur village of Ghanpur mandal, Wanaparthy district He has lost his original (link document)document number: 15025/2019 of his property i.e., Plot No. 46, in Sy.No: 69/A, extent 225.62 Sq.yards, situated at yenugonda shivar Mahabubnagar Municipality, which he purchased through registered Sale Deed no. 8271/2020, while he was travelling in auto from Cristianpally to Registration office Padmavathi colony for approaching the bank for loan purpose, he lost the above said original link documents. If the said Sale Deeds are found in the possession of anybody or got any objections, rights or claims, they should approach the undersigned within (7) days. If no such claims are received, the bank will process loan to the concerned person as per their norms, deeming that there are no objections, rights or claims over the said property and the said deed is really lost and that any further subsequent claims / rights will not be entertained.

Date: .27-11-2025

Sd/- **FAKRUDDIN**
Advocate
H. No-1-10-38, Shashabgutta,
Mahabub nagar : **9849177932**

**CHANGE OF NAME AND DATE OF BIRTH**

రొడ్డ కుమార్ (DOB : 01/01/2012) S/o రొడ్డ బాల్‌రాజ్ గా ఉన్న పేరును రొడ్డ భరత్ కుమార్ (DOB: 30/03/2012) S/o రొడ్డ బాల్‌రాజు గా మార్చుటగూర్చి అన్ని రికార్డుల ప్రయోజనం కోసము కోరడమైనది. చిరునామా VTC 00, గ్రా॥ దాసర్లపల్లి, మం॥ ఉప్పునుంతల, జిల్లా నాగర్‌కర్నూల్, తెలంగాణ రాష్ట్రం – 509385. Cell: 9848138441

# ఆల్ ఇండియా బంజారా సేవాసంగ్ అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక



**కోడేరు, సూర్యన్యూస్:** ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్(ఏఐబిఎస్-ఎస్) రాష్ట్ర అధ్యక్షులు సభావట్ రాములు నాయక్ ఆదేశాల మేరకు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు జాట్రావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా బంజారా సేవాసంగ్ (ఏఐబిఎస్ఎస్) కొల్లాపూర్ తాలూకా అసెంబ్లీ ఇన్చార్జీగా నాగులపల్లి తండాకు చెందిన రాత్లావత్ బాలునాయక్‌ను కొల్లాపూర్ నియోజకవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కోడేరు మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ (ఏఐబిఎస్ఎస్) మండల అధ్యక్షుడుగా ఎర్రన బావి తండాకు చెందిన వడ్యా రవినాయక్‌ను ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ కోడేరు మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇరువురు అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గాను వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొత్తపల్లి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ మండల అధ్యక్షుడు జరుపుల నరేష్ నాయక్, మాజీ ఎంపిటిసి రాత్లావత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ ఝూన్సీ రవి నాయక్, నరసింహ నాయక్, జగపతి, ఆర్. వెంకట్, ఆర్.రవి ఆర్.మీటు, గణేష్, నరేష్, గోపాల్, స్వామి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి : ఎంపీడీవో శ్రీపాద



**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** గ్రామపంచా యతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఎంపీడీవో శ్రీపాద కోరారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాబోవు రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రెండో విడతలో ఎన్నికలు ఉంటాయని ,నామినేషన్ వివరాలు కేంద్రాలు నామినేషన్‌కి వేయడానికి కావలసిన ధ్రువపత్రాలు గురించి వివరించారు. అలాగే గత ఎన్నికల్లో దృష్టిలో ఉంచుకొని కొన్ని గ్రామాలను సమాసాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు. రేచింతల గ్రామాన్ని ఇష్టమైన కేంద్రంగా గుర్తించినట్లు, మూలమల్ల, పిన్నంచర్ల, జూరాల, తిప్పడం పల్లి, గ్రామాలు సమాసాత్మక గ్రామాలుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమాల్లో మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి, మండల తాసిల్దార్ షేక్ చాంద్ పాషా, వివిధ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి మండల అధ్యక్షులు పరమేష్, తెలుగుదేశం పార్టీ నుండి నర్సింలు గౌడ్, సిపిఐ పార్టీ నుండి రాబర్ట్, బిజెపి పార్టీ నుండి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారిణిని సన్మానించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అసోసియేషన్ ఆదేశాల మేరకు వరంగల్ హనుమకొండ జిల్లా టెన్నికాయిట్ రింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 21వరకు వరంగల్ హనుమకొండ ఐడిఎల్‌పాఠశాలలో జరిగిన తొమ్మిదవ రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో మక్తల్ పట్టణంలోని ఆజాద్‌నగర్‌కు చెందిన మేదరి శంకర్ మేదరి ఉమాదేవి పెద్ద కూతురు మేదరి సమత తెలంగాణ నుండి 58 మంది బాలికలు పాల్గొన్న జూనియర్ టెనికైట్ క్రీడలలో పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి జూనియర్ పోటీలలో సమత ఐదవ స్థానం పొంది మెడల్, ప్రశంసా పత్రము పొందినట్లు తండ్రి మేదరి శంకర్ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తెలిపారు.ప్రస్తుతమ మేదరి సమత కృష్ణవేణి పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్నది.గురువారం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోచ్ బి.గోపాలం పాఠశాలలో మేదరి సమతకు మెడల్, సర్టిఫికెట్ అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు. బి.గోపాలం మాట్లాడుతూ సమత గతంలో మహబూబ్‌నగర్ వాలీబాల్ అకాడమీకి ఎంపికై, అక్కడి పరిస్థితులు నచ్చక వదిలేసి వచ్చిందని, భవిష్యత్తులో జాతీయస్థాయి క్రీడాకారిణిగా ఎదుగుతుందని ఆయన తెలిపారు. క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యము సమాజంలో గౌరవం ఉంటుందని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల వైపు మళ్ళించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెన్స్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, పిఈటి వెంకటేష్ ఉపాధ్యాయ బృందము విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాకు పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సాధారణ పరిశీలకులుగా రాజ్యలక్ష్మి, వ్యయ పరిశీలకులుగా భీమ్లా నాయక్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నాగర్ కర్నూల్ జిల్లాకు ఎన్నికల పరిశీలకులను నియమించిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా హైదరాబాద్ హెచ్ఎండిఏ జాయింట్ కలెక్టర్ రాజ్యలక్ష్మి ని, ఎన్నికల వ్యయ పరిశీలకులుగా గద్వాల జిల్లా ఆడిట్ అధికారి భీమ్లా నాయక్ ను నియమించినట్లు పేర్కొన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు తో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూలు జిల్లాలో మొదటి విడతలు జరిగే ఆరుమండలాల్లోని 151 గ్రామపంచాయతీలు, 1326 వార్డు సభ్యుల ఎన్నికలకు నేటి నుంచి 46 క్లస్టర్లలో నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మూడు విడతల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు 460 గ్రామపంచాయతీల్లో సర్పంచులు,4102 వార్డు సభ్యుల ఎన్నికలతో పాటు ఉపసర్పంచుల ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి శిక్షణ తరగతులను పూర్తి చేయడం జరిగిందని, నాగర్ కర్నూలు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు 6000 మంది సిబ్బందిని వినియోగించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణము, స్వేచ్ఛాయుతంగా జరిగేలా ఎస్ఎస్‌టి, వీఎస్‌టి బృందాల టీములు జిల్లాలో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లాకు అంతరాష్ట్ర చెక్పోస్టు అమ్రాబాద్ మండలంలో అంతర్ జిల్లా చెక్పోస్టులను కల్వకుర్తి, బిజినపల్లి మండలాల పరిధిలో ఏర్పాటు చేయటం జరిగిందని, జిల్లాలో గుర్తించిన 404 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఒక మైక్రో అబ్జర్వర్, వీడియో చిత్రీకరణ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను, నామినేషన్ల ప్రక్రియలను పర్యవేక్షించను న్నట్లు జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, అబ్జర్వర్ లైజాగ్ అధికారి సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

- గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ
- తప్పిదాలకు చోటు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



**ధరూరు సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సర్పంచ్ కార్యాలయం ఎన్నికల నామినేషన్లను స్వీకరించు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. పూడూరుతో పాటు ఎర్రవల్లి, మేలచెరువు, కొండపల్లి, రేపల్లె, ధరూర్ కేంద్రంలో ధరూర్‌తో పాటు జాంపల్లి, దోర్నాల గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్లను కూడా స్వీకరిస్తుండడంతో ఆయా పంచాయతీల ఓటర్ లిస్టును పరిశీలించారు. పోటీ చేయు అభ్యర్థులు పూరించాల్సిన వివిధ దరఖాస్తులను, నామినేషన్ వేసేందుకు అవసరమైన ఇతర సామాగ్రిని రిటర్నింగ్ అధికారులు సిద్ధంగా ఉంచుకోవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా పంచాయతీల కు ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారం సంబంధిత వర్గాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచు, వార్డు సభ్యులు పదవులకు పోటీ చేయు అభ్యర్థులు తమ దరఖాస్తుకు జతపరచాల్సిన వయసు, కుల, ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు. పోటీ చేయు అభ్యర్థులు గ్రామపంచాయితీకి చెల్లించాల్సిన పన్నులు పెండింగ్లో ఉండకుండా కట్టించుకోవాలన్నారు. నామినేషన్ల డిపాజిట్ స్వీకరించాక రసీదును అందజేయాలన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు ప్రతిపాదించే ఇద్దరినీ మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని, మిగతా వాళ్ళు కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉండేలా చూడాలని ఆదేశించారు. సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ లో ఉండే అన్ని అంశాలను అభ్యర్థులు కరెక్టుగా పూరించేలా అవగాహన కల్పించాలన్నారు. ఆయా నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్కను పరిశీలించి పోటీ చేయు అభ్యర్థులకు అవసరమైన సలహాలను ఇవ్వాలని విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పత్రాలను పోటీ చేయు అభ్యర్థులకు ఇవ్వాలని, అందులోని మార్గదర్శకాలు వారు క్షుణ్ణంగా అర్థం చేసుకొని పాటించేలా చూడాలన్నారు. పోటీ చేయు అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్ల మాదిరి సంతకాల నమూనా పత్రాలు, ఇతర రిజిస్టర్లు, సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్త్

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** పంచాయితీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పిడాక్టర్.జి.వినీట్తెలిపారు. కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.జిల్లా పరిధిలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ దశను పూర్తిగా శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. నామినేషన్ల సమయంలో ఎలాంటి అశాంతి, అవకతవకలు చోటుచేసుకో కుండా పోలీస్ అధికారులు, సిబ్బంది నైట్ అలర్ట్‌లో ఉన్నట్టు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : జిల్లాలోని నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కేంద్రం వద్ద ఎస్సై,సి ఐ లు, డీఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ ఉంటుంది అని అన్నారు. కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుంది. అనుమతి పొందిన అభ్యర్థులు మరియు వారి సహాయకులకు మాత్రమే ప్రవేశం. జనసమ్మర్దం, అనవసర గుంపులు, అతి ఉత్సాహ చర్యలపై కఠిన చర్యలు. ఎన్నికల నియమావళి కఠినంగా అమలు : ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో కోడ్ అమలులోకి వచ్చినట్టు ఎస్పీ తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు చట్టం ప్రకారం ప్రవర్తించవలెను. చెక్ పోస్టులు వాహన తనిఖీలు : జిల్లా సరిహద్దు లో 05 బోర్డర్ చెక్ పోస్ట్ వద్ద మరియు ప్రధాన రహదారుల పై తనిఖీలు మరింత బలోపేతం చేయడం జరిగిందని, అక్రమ నగదు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు. నగదు మరియు విలువైన వస్తువులు తీసుకెళ్ళేటపుడు సంబంధిత రసీదున్ తప్పనిసరి నివారణ చర్యలు తీసుకుంటారు. గత ఎన్నికల్లో సమస్యలకు కి కారణమైన వ్యక్తులపై రెవెన్యూ అధికారుల సమక్షంలో బైండ్‌ఓవర్ చర్యలు. జిల్లాలో ఉన్న అన్ని లైసెన్స్ ఆయుధాలు తాత్కాలికంగా స్వాధీనం. ట్రబుల్ మేకర్లు, రౌడీషీటర్లు, కేడీలపై ప్రత్యేక నిఘా. పర్యవేక్షణ పెట్రోలింగ మండలాల వారీగా ప్రత్యేక నిఘా బృందాలు. 24/7 పెట్రోలింగ్ ఉంటుందని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100, జిల్లా కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా నిఘా: ఎన్నికల సమయంలో తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే పోస్టులు, ద్వేషపూరిత కామెంట్‌లపై కఠిన చర్యలు.వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు బాధ్యత వహించాలి. రూమర్లు పంచే వారిపై క్రిమినల్ కేసులు నమోదు. అభ్యర్థులకు ముఖ్య సూచనలు : అనుమతి పొందిన వాహనాలే వినియోగించాలి. లౌడ్‌స్పీకర్ వాడకానికి ముందస్తు అనుమతి తప్పనిసరి. ర్యాలీలు కుల%-%మత విభేదాలు రేకెత్తించేలా ఉండకూడదు. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థి అనుమతి పొందిన సహాయకులకే ప్రవేశం. గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.

## ప్రపంచ మార్షల్ ఆర్ట్స్ యోధుడు బ్రూస్ లీ సేవలు చిరస్మరణీయం



**లింగాల (బల్మూర్) సూర్యన్యూస్:** ప్రపంచ మార్షల్ ఆర్ట్స్ కరాటే యోధుడు బ్రూస్ లీ సేవలు చిరస్మరణీయమని బ్లాక్ బెల్ట్ డాన్–2 మాస్టర్, కోచ్ ముఖేష్ అన్నారు. మార్షల్ ఆర్టిస్ట్, నటుడు, నిర్మాత, తత్వవేత్త అయిన బ్రూస్లీ 85 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన బల్మూర్ లోని ముఖేష్ కరాటే అకాడమీలో శిక్షకుడు ముఖేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా ముందుగా బ్రూస్ లీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. కరాటే విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కోచ్ ముఖేష్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ కు ప్రపంచ ఖ్యాతి రావడానికి బ్రూస్ లీ పాత్రను వివరించారు. బ్రూస్‌లీ చిన్నతనం నుంచే యుద్ధ విద్యలపై సాధన చేశాడన్నారు. ఇతను తాను ఆచరించిన నిరాయుధ పోరాటం, ఆత్మ రక్షణ పద్ధతులతో ఆచరణ యోగ్యమైన మార్షల్ ఆర్ట్స్ తత్వాన్ని కనిపెట్టారని అన్నారు. రహస్య పాఠశాలల నుండి మార్షల్ ఆర్ట్స్ ను బయటకు తీసి అందరికీ అందించడానికి బ్రూస్ లీ చురుకుగా పోరాడాడని పేర్కొన్నారు. జాతీ, వయసు, లింగం సంబంధం లేకుండా బహిరంగంగా బోధించి మార్షల్ ఆర్ట్స్ లో అన్ని రంగాలవారు చేరికకు మార్గదర్శకంగా నిలిచారన్నారు. బ్రూస్ లీ 34 ఏళ్లకే తనువు చాలించినప్పటికీ మార్షల్ ఆర్ట్స్ చిరస్థాయిగా తన పేరు సజీవంగా ఉండేలా ఆయన పలు మార్గదర్శకాలు చూపారన్నారు. యువ క్రీడాకారులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని సూచించారు.

## జాతీయ స్థాయిలో వెండి పతకం సాధించిన ఐజ తాయిక్వాండో యువకుడు



**ఐజ సూర్యన్యూస్:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి తాయిక్వాండో పోటీలలో ఐజ పట్టణానికి చెందిన విద్యార్థి శివ శంకర్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి వెండి పతకాన్ని (సిల్వర్ మెడల్) సాధించాడు. అండర్ 41 కేజీల విభాగంలో అత్యుత్తమంగా పోరాడి ఈ ఘనతను సొంతం చేసుకున్న శివ శంకర్‌ను సీనియర్ తాయిక్వాండో మాస్టర్లు ఘనంగా సత్కరించారు. ఐజ పట్టణంలోని తాయిక్వాండో శిక్షణా కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాస్టర్ కె. శ్రీహరి, మాస్టర్ మధుకుమార్, మాస్టర్ షేక్షావలి ఆచారి, మరియు మాస్టర్ సుధీర్‌లు శివ శంకర్‌ను శాలువాతో సత్కరించి, తమ ఆశీస్సులను అందించారు. ఈ సందర్భంగా సీనియర్ మాస్టర్లు మాట్లాడుతూ, శివ శంకర్ సాధించిన ఈ విజయం ఐజ పట్టణానికే గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించి, పట్టణానికి, గురువులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం, ఇటీవల నిర్వహించిన బెల్ట్ ఎగ్జామ్స్‌లో ప్రమోషన్ పొందిన తాయిక్వాండో విద్యార్థులకు మాస్టర్లు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ తాయిక్వాండో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తొలిరోజు 21నామినేషన్లు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మొదటి ఘట్టం గురువారం ప్రారంభమైంది. నామినేషన్లను స్వీకరించేందుకు మండల వ్యాప్తంగా 10క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. తొలిరోజు మండల వ్యాప్తంగా 21సర్పంచులకు, 18వార్డు మెంబర్లకు నామినేషన్లు దాఖలైనట్లు, ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

**గోపాలపేట సూర్య :** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలపై కఠిన పర్యవేక్షణ నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి హెచ్చరించారు గురువారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల కేంద్రాలు గోపాలపేట తాడిపత్రి ఏదుల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏదుల గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజి ఉండదని అన్నారు ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై ప్రత్యేక ఏర్పాటు చేసి ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీగా బందోబస్తు పెట్రోలింగ్ క్విక్ రెస్పాన్స్ టీం లను సిద్ధంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు అక్రమ డబ్బు మద్యం పంపిణీ బెదిరింపులు అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడారు ఎన్నికల నియమాలు ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా



నిష్పక్షపాతంగా శాంతియుతంగా జరిగేలా పనిచేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు ఎలాంటి ఆవంచిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పారదర్శకమైన వాతావరణ కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బంది పైన ఉందని వివరించారు ఎస్పి వెంట డిఎస్పి వెంకటేశ్వరరావు వనపర్తి సిఐ కృష్ణయ్య గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్ రేవల్లి ఎస్సై రజిత సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల కోడ్ ప్రస్తుతం అమలులో ఉంది తస్మాత్ జాగ్రత్త

### - సోషల్ మీడియా పోస్టులపై కఠిన నిఘా, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లకు ఐజ ఎస్సై హెచ్చరిక

**ఐజ సూర్య న్యూస్ :** ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, సోషల్ మీడియా వేదికలపై, ముఖ్యంగా వాట్సాప్ గ్రూపుల్లో ప్రచురించే పోస్టుల పట్ల అడ్మిన్‌లు మరియు సభ్యులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఐజ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) శ్రీనివాసరావు హెచ్చరించారు. పోలీసు శాఖ నుండి అందిన వివరాల ప్రకారం, ఎన్నికల కోడ్ సమయంలో సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు ఈ క్రింది అంశాలను తప్పనిసరిగా పాటించాలి. నాయకులు లేదా



రాజకీయ పార్టీల గురించి ద్వేషాన్ని, విద్వేషాన్ని పెంచే విధంగా, లేదా ఇతరులను రెచ్చగొట్టే విధంగా ఉండే పోస్టులను షేర్ చేసినా లేదా ఫార్వర్డ్ చేసినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది. అనవసరమైన, వివాదాస్పదమైన, మతపరమైన, లేదా వ్యక్తిగతంగా ఇబ్బందులు కలిగించే ఎలాంటి విషయాలనైనా వాట్సాప్ గ్రూపులలో ఫార్వర్డ్ చేయకూడదు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అనవసర సమస్యలు కొని తెచ్చుకోవద్దని, పోలీస్ కేసులకు గురికావద్దని ఎస్సై శ్రీనివాసరావు సూచించారు. వాట్సాప్ గ్రూపులను నిర్వహిస్తున్న అడ్మిన్‌లు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. గ్రూపులో ఏదైనా అనవసరమైన లేదా వివాదాస్పదమైన విషయం ఫార్వర్డ్ అయిన వెంటనే, అడ్మిన్‌లు తక్షణమే ఆ పోస్టును గ్రూప్ నుండి రిమూవ్ చేయాలి. అడ్మిన్ ఈ విధంగా వెంటనే స్పందించడం ద్వారా సమస్యను ప్రారంభ దశలోనే పరిష్కరించవచ్చని ఆయన తెలిపారు. సభ్యులు మరియు అడ్మిన్‌లు సహకరించి, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎస్సై శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల పరిశీలకులు సీతాలక్ష్మి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని జిల్లా ఎన్నికలసాధారణ పరిశీలకురాలు ఎ.సీతాలక్ష్మి అధికారులకు సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన పరిశీలకురాలికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కొత్తపల్లి మండలం నిడ్జిత, మద్దూరు మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను



సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శెట్టి వెంకటేష్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పేదలకు గౌరవం : మున్సిపల్ కమిషనర్ శశిధర్

**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇల్లు పేదలకు గౌరవం అని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ తెలిపారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో వివిధ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమిపూజ నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇళ్లు మాత్రమే కాదు గౌరవం, భద్రత, సంతోషం అందిస్తుందని తెలిపారు. కాబట్టి ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులు ఇంటి నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, వార్డు అధికారులు చొరవ తీసుకుని నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం అనేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు, సొంత ఇల్లు లేని ఆర్థికంగా వెనుకబడిన వారికి పక్కా ఇళ్లు నిర్మించుకోవడానికి సహాయం అందించే ఒక పథకం అని పేర్కొన్నారు. ఈ పథకంలోని ముఖ్య అంశాలు ఆర్థిక సహాయం సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ?5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది. ఇంటి స్థలం మరియు సహాయం, ఇల్లు లేదా భూమి లేని వారికి ఉచితంగా ఇంటి స్థలం/సైట్ తో పాటు ఇంటి నిర్మాణం కోసం ?5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తారనీ తెలిపారు. ఇల్లు నిర్మించుకున్న వారికి చెల్లింపు విధానం,ఈ సాయం నాలుగు దశల్లో (పునాది, గోడలు, శ్లాబ్ పూర్తయిన తర్వాత, మరియు ఇల్లు పూర్తయిన తర్వాత) లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయబడుతుంది అని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికకు కావలసిన అర్హతలు అర్హతలు, దారిద్ర్యరేఖ (బీపీఎల్)కు దిగువన ఉన్నవారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి, లబ్ధిదారుడికి లేదా అతని కుటుంబానికి సొంత పక్కా ఇల్లు ఉండకూడదు, లబ్ధిదారుడికి సొంతంగా ఖాళీ స్థలం ఉండాలి అని తెలిపారు. ఇంటి యజమానిగా మహిళనే గుర్తిస్తారు. అర్హత కలిగిన పేద వారికి ఇందిరమ్మ ఇండ్లు లభించే విధంగా ప్రభుత్వం, మున్సిపల్ కార్యాలయం చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సర్కిల్లో..జోగులాంబ క్లినిక్ ప్రారంభం

- డా. టి. చంద్రశేఖర్ సేవలు ఇకపై ఐజ మున్సిపాలిటీలో అందుబాటులో



**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ జిల్లా, ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో, అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జోగులాంబ క్లినిక్ ఉదయం ఘనంగా ప్రారంభమైంది. కర్నూలు నుండి విచ్చేసిన ప్రముఖ వైద్యులు, డాక్టర్ టి. చంద్రశేఖర్ (ఎంబిబిఎస్, ఎండి – గోల్డ్ మెడలిస్ట్), ఈ క్లినిక్‌ను ఉదయం 10:30 గంటలకు ప్రారంభించారు. ఐజ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం, డాక్టర్ టి. చంద్రశేఖర్ ఇకపై ప్రతి గురువారము రోజున ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు జోగులాంబ క్లినిక్‌లో, తిరుమల మెడికల్ స్టోర్ నందు అందుబాటులో ఉంటారు.డాక్టర్ జనరల్ మెడిసిన్ మరియు షుగర్ స్పెషలిస్టు అనేక రకాల వ్యాధులకు చికిత్స అందిస్తారు. వారి ప్రత్యేకతలు ఇలా ఉన్నాయి జనరల్ మెడిసిన్ లో భాగంగా జ్వరం, జలుబు, దగ్గు, ఆయాసం, ఉబ్బసం, నొప్పులు, గ్యాస్ ట్రబుల్, లివర్ వ్యాధులు, టిబి, వైరల్ జ్వరాలు. క్రానిక్ వ్యాధులు (షుగర్ స్పెషలిస్ట్) మధుమేహం (షుగర్), బిపి (రక్తపోటు), థైరాయిడ్ సమస్యలు, గుండెదడ, గుండె సంబంధిత వ్యాధులు.నరాల మరియు మెదడు సంబంధిత వ్యాధులలో భాగంగా ఫిట్స్, తలనొప్పి, తిరగడము, కీళ్ల నొప్పులు. విష జ్వరాలు మరియు ఇతర సమస్యలు లో భాగంగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, స్వైన్ ఫ్లూ మరియు కిడ్నీ ప్రాబ్లమ్స్‌తో సహా అన్ని రకాల జనరల్ వ్యాధులు చూడబడును. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ తిరుమల మెడికల్ స్టోర్ యజమాని తిరుమలరెడ్డి , పట్టణంలోని ఆర్ఎంపీ డాక్టర్లు, మరియు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొని డాక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్లినిక్ ఏర్పాటుతో ఐజ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## అట్టహాసంగా ప్రారంభమైన నామినేషన్ల పర్వం

- 25 సర్పంచులు, 17 వార్డ్ మెంబర్లు నామినేషన్ల దాఖలు



**కల్వకుర్తి సూర్యన్యూస్:** కల్వకుర్తి మండలపరిధిలోని 24 గ్రామ పంచాయతీలోని ఎనిమిది క్లస్టర్లలో అట్టహాసంగా నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. 214 వార్డులలో మొదటిరోజు 25 సర్పంచ్ అభ్యర్థులు, 17 వార్డు మెంబర్లు నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. నామినేషన్ల చివరి తేదీ ఈనెల 29 సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరిస్తామని ఎంపీడీవో వెంకట్రాములు పేర్కొన్నారు. అదేవిధంగా కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి భారీ ర్యాలీతో వెళ్లి తాండ్ర గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా ఎల్లికల్ గ్రామ క్లస్టర్ లో తమ నామినేషన్ ను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

## మొదటి రోజు నామినేషన్ స్వీకరణ

**గోపాలపేట సూర్య :** గ్రామపంచాయతీ ఎన్నికలు గోపాలపేట మండలంలో మొదటి విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది మండలంలో మొత్తం 15 గ్రామ పంచాయతీల గాను మొదటి రోజు 13 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారని 10 వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో డాక్టర్ ఆయేష్ అంజుమ్ తెలిపారు

# సాతాపూర్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

- కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి. శివ రాజేశ్వరరావు
- ముఖ్యఅతిథిగా హాజరైన యువనేత జూపల్లి అరుణ్‌కుమార్





**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా కొల్లాపూర్ యువ నాయకుడు జూపల్లి అరుణ్‌కుమార్ హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఇటీవల పార్టీకి చేరిన కొంతమంది కార్యకర్తలకు అరుణ్ కుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం విశేషం. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నామినేషన్ దాఖలు విధానం, ప్రజలకు అభివృద్ధి పనులు వివరించే తీరులు, ఓటర్లను మనం చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. సమావేశంలో పాల్గొన్న ముఖ్య నాయకులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా శివ రాజేశ్వరరావుని పార్టీ నాయకులు, కార్యకర్తల సమిష్టి నిర్ణయంతో ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపాలరావు, మాజీ సర్పంచ్ కోల సత్యనారాయణ, పద్మమ్మ, పరశురాముడు, మాజీ ఎంపీటీసీలు వడ్డే వెంకటయ్య, నారాయణరావు, దౌడ తులసయ్య, యూత్ నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, కుందేల నగేష్, బోడ శేషయ్య, బోయ కురుమయ్య, శవకుల రాజు, కుసుమకరరావు, వెంకటేశ్వరరావు, కుమార్, మడేలు రమణా, బెల్లె మల్లేష్, బెల్లె రాముడు, దౌడ రాజు, దౌడ రవి, మధు, పి.రామ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు పోరాడుతాం

- సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు పోరాడుతామని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు తెలిపారు. కల్వకుర్తి మండల పరిధిలోని సిఐటియు కార్యాలయంలో మండల సిఐటియు మహాసభ ఏన్ బాలయ్య అధ్యక్షుడు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే విధంగా స్వాతంత్రం రాకముందు నుంచి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు, గత ఐదు సంవత్సరాల క్రితం పార్లమెంటులో బలముందని ఆమోదింపజేసుకొని కార్మికుల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడం వల్ల ఐదు సంవత్సరాలు ఆపి మొన్న బీహార్ ఎన్నికల అనంతరం గతవారం 21వ తారీకు నుండి లేబర్ కోడులని అమలు చేస్తున్నట్లు ప్రకటించిందని మండిపడ్డారు, లేబర్ కోడులను వెంటనే రద్దు చేయకపోతే క్షేత్రస్థాయి నుండి యూనియన్లకు అతీతంగా అన్ని రంగాల కార్మికులు లేబర్ కోడులు రద్దు అయ్యే వరకు పోరాడాలని అన్నారు. అనంతరం కల్వకుర్తి సిఐటియు నూతన కమిటీని ఎన్. బాలయ్య కల్వకుర్తి మండల కన్వీనర్ గా అతనితోపాటు మరో 18 మంది వివిధ సిఐటియు అనుబంధ రంగాల కార్మిక సంఘాల నుండి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిసెంబర్ 7 ,8 ,9 తేదీలలో మెదక్ లో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు వంగూరు మండల కార్యదర్శి శివరాములు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రఫికా సుల్తానా, విమల – అంగన్వాడి యూనియన్ నాయకురాలు జానకి, గ్రానైట్ హమాలీ యూనియన్ నాయకులు ఆంజనేయులు సివిల్ సప్లై గోదా%శీ% హమాలీ యూనియన్ నాయకులు బీరయ్య ,కృష్ణ, నరేష్, పర్వతాలు మల్లేష్ రేణుక లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత





**మల్దకల్ సూర్య న్యూస్:** మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంఈఓ సురేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ( %జుూాా%)ఆధ్వర్యం లో గురువారం మల్దకల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మల్దకల్ మండల స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్కూర్ విద్యార్థులు జూనియర్ విభాగములో 7వ తరగతి విద్యార్థిని సమీరా బేగం(ప్రథమ స్థాయి) ఒలింపియాడ్ విభాగములో %ూా%. నాని (8వ తరగతి) ప్రథమ స్థానం పొంది. జిల్లా స్థాయికి ఎంపిక కావటం జరిగింది. సీనియర్ విభాగములో ఒలింపియాడ్ విభాగములో గ్రేసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్. విద్యార్థిని ప్రథమ స్థానం ఉపన్యాస పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి విద్యార్థి మహేష్ ప్రథమ స్థానం పొంది జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. విజేతలకు మండల విద్యాధికారి సురేష్ ప్రశంసా పత్రము లు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ అంతర్జాతీయ భాష అని ఎన్నో విద్యా ఉద్యోగ అవకాశములకు కీలక మైన సబ్జెక్ట్ గా పేర్కొంటూ విద్యార్థులు పాఠశాల దశలోనే ఇంగ్లీష్ పై మక్కువ పెంచుకొని ఇంగ్లీష్ లో మంచి నైపుణ్యం సాధించాలని సందేశమిస్తూ వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమములో న్యాయ నిర్ణేతలుగా. ప్రవీణ్ కుమార్, గీత.ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సుమలత ,వెంకట్రాములు భరత్ కుమార్ ,ప్రసన్న కుమార్ ,రమణమ్మ జయమ్మ లు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రంగాపురం కుమ్మర శాలివాహన నూతన కమిటీ ఏకగ్రీవం ఎన్నిక

### శాలివాన సంఘం అధ్యక్షుడు.కె రాందాస్



**పెబ్బేరు సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంతు రావు ప్రధానకార్యదర్శి దయానంద పిలుపుమేరకు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో పెబ్బేరు మండల శాలివాహన సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన శాలివాహన సంగం. గౌరవ అధ్యక్షులు. కె .బాలస్వామి. గ్రామ అధ్యక్షుడిగా. కె.రాందాస్. ఉపాధ్యక్షులుగా. బుచ్చన్న. పెంటయ్య. శివుడు. ప్రధాన కార్యదర్శిగా. కె.పరుశ రాముడు. కార్యదర్శి. శివాజీ. ప్రకాష్. బాలకృష్ణ.కోశాధికారిగా. రాముడు. సోషల్ మీడియా ఇన్చార్జి. సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ కుమ్మర శాలివాహనులు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్నారు. మనమందరం ఐకతగా ఉండి ఏకతాటిగా ముందుకు వచ్చి ప్రతి గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకొని మనమందరం ఒక ఐక్యతగా ఉండి జిల్లాల్లో కమిటీలు వేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మన ఐక్యతను చాటుదామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల శాలివాహన కమిటీ గౌరవ సలహాదారులు సూర్యవంశం పరుశరాముడు. మండల కమిటీ అధ్యక్షుడు. సూర్యవంశం. హర్షవర్ధన్. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు సూర్యవంశం. నాగన్న. మండల ప్రచార కార్యదర్శి సూర్యవంశం ధర్మతేజ. రాముడు. కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక మెజారిటీ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకోవాలి

### గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ధరూర్,కె.టి.దొడ్డి మండల స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా బాసు హనుమంతు నాయుడు హాజరై,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నం చేస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాసు హనుమంతు నాయుడు పిలుపు నిచ్చారు.కామారెడ్డి డిక్లరేషన్‌లో 42శాతం బి.సి లకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆశలు కల్పించి బిసిలకు నమ్మకద్రోహం చేసిందని మొత్తంగా బిసిలకు 17శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని కొన్ని జిల్లాలలో బిసిలకు 3నుంచి 4శాతం రిజర్వేషన్లు అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు కెసిఆర్ హయాములో జరిగిన అభివృద్ధి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో విఫలమైన విషయాలను గ్రామ బ్రాహ్మణ ప్రజలకు స్పష్టంగా వివరించాలని కోరారు.నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలపట్ల పోరాటం చేస్తున్న నాయకులను అభ్యర్థులుగా ఎంపిక చేయాలని కార్యకర్తల అభిప్రాయం మేరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి, చక్రధర్ రావు, రాజారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ నాయుడు, సుభాష్ రంగారెడ్డి, వెంకటేష్ యాదవ్, గోవిందు, నరసింహులు, రాము, రంగన్న, వీరేష్, రాముడు పాల్గొన్నారు.

## అందుబాటులోసబ్సిడీ విత్తనాలు : ఏవో

**గోపాలపేట సూర్య:** గోపాలపేట మండలంలో జాతీయ ఆహార భద్రతా పథకం కింద సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి కర్ణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు వరీ మొక్కజొన్న మినుములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు మినుములు 4 కేజీల సంచి 580 రూపాయలకు కాగా సబ్సిడీ పోను 380 రూపాయలకు లభించునని వరి 25 కేజీల సంచి 1100 రూపాయలకు కాగా సబ్సిడీ పోను600 రూపాయలకు ఉన్నదని మొక్కజొన్న 4 కేజీల సంచి 1380 రూపాయలకు కాగా సబ్సిడీ ఫోను 980 రూపాయలకు వస్తుందని ఏవో తెలిపారు ఆసక్తి ఉన్న రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకము ఆధార్ కార్డు తీసుకొని గ్రామ ఏ ఈ ఓ ను సంప్రదించాలని తెలిపారు.

## పాత కక్షలే హత్యకు దారి

### - పథకం ప్రకారమే మాజీ సర్పంచ్ హత్య.



**- హత్య కేసులో 10మంది నిందితులు అరెస్ట్.**
**- సుపారీ గ్యాంగ్ చేతిలో హతమైన మాజీ సర్పంచ్ చిన్న బీమరాయుడు.**
**- నిందితుల నుండి రూ.8.50 లక్షలు,4 కార్లు,1బొలెరో, 2ద్విచక్ర వాహనాలు,11 మొబైల్ ఫోన్లు స్వాధీనం.**
**- నిందితులను రిమాండ్ కు తరలించిన పోలీసులు.**
**- మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ.టి. శ్రీనివాసరావు.**

గద్వాల టౌన్ సూర్య న్యూస్: ఈనెల 27వ తేదీన పథకం ప్రకారమే ధరూరు మండలం జాంపల్లి వద్ద మాజీ సర్పంచ్ చిన్న బీమరాయుడిని పాత కక్షలను మనసులో పెట్టుకొని సుపారీ గ్యాంగ్ వెంబడించి బొలెరో వాహనంతో ఢీ కొట్టి హత్య చేసి రోడ్డు ప్రమాదకరంగా చిత్రీకరించారని జిల్లా ఎస్పీ.టి. శ్రీనివాసరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నందిన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్న బీమరాయుడు నేరస్థుడైన అదే గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అనే వ్యక్తి మధ్య రాజకీయ కక్షలు,భూమి పంచాయతీలు, తమ మిల్లుపై గతంలో కేసులు పెట్టించి,తన వ్యాపారానికి అడ్డువస్తున్నారనే నెపంతో, ఎలాగైనా హత్య చేయాలనే ఉద్దేశంతో సుపారీ గ్యాంగ్ తో మొదటగా 15 లక్షలకు బేరం కుదుర్చుకొని తర్వాత క్రమంలో 25 లక్షలకు ఒప్పందం చేసుకుని పథకం ప్రకారమే ధరూర్ మండలం జాంపల్లి దగ్గర నూతన బొలెరో వాహనంతో బలంగా ఢీకొట్టి హత్యచేశారని ఇట్టి విషయాన్ని నిందితులు నిజాన్ని ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు. మృతుడు చిన్న భీమ రాయుడు ఈనెల 21వ తేదీన సొంత పనిపై గద్వాల వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ధరూర్ మండలం జాంపల్లి బస్టాండు దగ్గర వెనకనుంచి బలంగా ఢీ కొట్టి హత్య చేశారని తెలిపారు. ఇది రోడ్డు ప్రమాదం కాదని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తూ ధరూర్ పోలీసులకు ఫిర్యాదు చెయగా కేసును నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు పాల్పడిన నిందితులు మిల్లు వీరన్న, కురువ సురేందర్, బోయ వీరన్న, తెలుగు మధుబాబు, తెలుగు కృష్ణ, సంజీవులు, బైరి సుంకన్న, బైరి కేశన్న, ప్రభు స్వామి, హరిజన్ రాజేష్,ను కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్ తరలించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మిగతా నేరస్తులను కూడా త్వరలో అరెస్టు చేస్తామని ఆయన మీడియాకు తెలిపారు.కేసును ఛేదించిన పోలీసులకు ఎస్పీ క్యాష్ రివార్డ్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శంకర్, డిఎస్పి. మొగులయ్య సీఐ టంగుటూరి శ్రీను, ఆయా మండలాల ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణకు మక్తల్ లో పోలీసుల మాక్ డ్రిల్

### అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హక్



**మక్తల్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు మక్తల్ పట్టణ కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మైదానంలో మక్తల్ పోలీసులు, ప్రత్యేక సాయుధ బలగాలు కలిసి విస్తృత స్థాయిలో మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని అదనపు ఎస్పీ యం డి రియాజ్ హూల్ హక్ తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, పోలీసు సిబ్బందికి మాబ్ కంట్రోల్‌లో అనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణాళికలు, గందరగోళ లేదా అత్యవసర పరిస్థితులు నెలకొన్నప్పుడు తక్షణ స్పందన సామర్థ్యం, ప్రజల ప్రాణ రక్షణకు చేపట్టాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వబడిందని ఆయన పేర్కొన్నారు. మాక్ డ్రిల్‌లో భాగంగా ఫుట్ ఫార్మేషన్, టీమ్ కోఆర్డినేషన్, హెచ్చరిక విధానాలు,చట్టపరమైన చర్యల అమలు పద్ధతులు వంటి అంశాలను సిబ్బంది ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ఈ శిక్షణ ద్వారా పోలీసులు అనూహ్య పరిస్థితుల్లో మరింత చాకచక్యంగా, సురక్షితంగా ఎలా స్పందించాలో అవగాహన పొందారని అదనపు ఎస్పీ తెలిపారు.ప్రజల భద్రత పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రతి పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ప్రొఫెషనలిజం, సేవాభావంతో మాబ్ కంట్రోల్ నిర్వహించగలగాలి అని తెలిపారు. ఇలాంటి మాక్ డ్రిల్లులు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా సిబ్బంది స్పందనా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, సిబ్బందికి అవగాహన కల్పించేందుకు స్మోక్ గన్స్, ఫైర్ ఇంజన్ ద్వారా మాబ్ పై ఎలా ఫైర్ చేయాలి, ఎలాంటి పరిస్థితుల్లో ఏ విధమైన ఫైర్ వాడాలి అనే అంశాలను లైవ్ గా డెమో చేసి చూపించారు. దీనితో పోలీసు సిబ్బంది అనుభవం మరింత పెరిగిందని అధికారులు తెలిపారు.ఈ మాక్ డ్రిల్‌లో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, యస్.యం నవీద్, అశోక్ బాబు, రమేష్, రేవతి, ఆర్ యస్ ఐ లు శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

### - అదనపు కలెక్టర్ గంగ్వార్

**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నివారించి బాల్య వివాహ రహిత జిల్లాగా నారాయణపేటను మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ అన్నారు. గురువారం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ - జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో ప్రతి ఏటా 50 నుంచి 60 దాకా బాల్య వివాహాలను మహిళా శిశు సంక్షేమ శాఖ నేతృత్వంలో అరికట్టడం జరుగుతోందని తెలిపారు. ఇంకా పూర్తి స్థాయిలో వాటిని నివారించాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను అరికట్టడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. బాలికలు తమ స్నేహితురాలలో తల్లిదండ్రుల ఒత్తిడితో ఎవరైనా పెళ్లి చేసుకుంటున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, అలాగే చుట్టు పక్కన పరిసరాలలో, లేదా ఎవరైనా తెలిసిన వాళ్లలో అలాంటి వివాహం జరుగుతున్నా సమాచారం ఇవ్వాలని, అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరూ భయ పడవద్దని అదనపు కలెక్టర్ ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సతీ సహగమనం లాంటి సామాజిక రుగ్మతను నిర్మూలించినట్లుగానే జిల్లాలో బాల్య వివాహాలను సంపూర్ణంగా నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమం ప్రారంభించి నేటికి ఏడాది పూర్తయిందని, మన దేశంలో చత్తీస్ ఘడ్ రాష్ట్రం బలోడ్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా ప్రకటించబడిందని, మన నారాయణపేట ను కూడా బాల్య వివాహ రహిత జిల్లాగా నిర్మించుకుందాం అన్నారు. చివరగా ఏ సిడిపిఓ వెంకటమ్మ అందరితో బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు, ఆ శాఖ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థినులతో అంబేద్కర్ చౌరస్తా నుంచి సత్య నారాయణ చౌరస్తా మీదుగా మినీ స్టేడియం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శెట్టి వెంకటేష్, డిపిఆర్ఓ రషీద్, డిసిపివో కరిష్మా, సీనియర్ అసిస్టెంట్ విద్యా ప్రకాష్, ఈ ఓ శ్రీలత, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నరసింహులు, సఖి కేంద్ర అడ్మిన్ క్రాంతి రేఖ, జెండర్ స్పెషలిస్ట్ నర్సింహులు, ఎఫ్ ఆర్ వో సాయి, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది లక్ష్మీకాంత్, వెంకట్, గణేష్, నరేష్, సూపర్ వైజర్లు , కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి : ఎస్పై




**ఆత్మకూరు /మేజర్ న్యూస్:** ఎన్నికల కోడ్ ప్రస్తుతం అమలు దృశ్య ఫోన్ వాట్సాప్ గ్రూపులలో నాకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆత్మకూరు ఎస్పై జయన్న తెలిపారు. విధ్వాన్స ప్రేరేపిత వ్యాఖ్యలు నాయకులు పార్టీల గురించి వాట్స్అప్ గ్రూప్లో పోస్టులు సెండ్ చేయకూడదని సూచించారు. వాట్సప్ గ్రూపులు నిర్వహిస్తున్న వారితో పాటు గ్రూప్ అడ్మిన్ గా ఉన్నవారు నాకు జాగ్రత్తలు ఉండవలసిన అవసరం ఉంది అని తెలిపారు. అనవసరమైన వివాదాస్పదమైన మతపరమైన వ్యక్తిగతంగా ఇబ్బందులు కలిగించే విషయాలను వాట్సాప్ గ్రూప్ లలో ఫార్వార్డ్ చేసి అనవసరమైన సమస్యలు తెచ్చుకోవద్దని సూచించారు. అనవసర విషయాలు గ్రూపులలో వివాదాస్పద విషయాలు ఫార్వార్డు అయిన వెంటనే గ్రూప్ అడ్మిన్గా ఉన్నవారు తక్షణమే వాటికి రిమూవ్ చేయాలని సూచించారు.

## సేవా బావంతోనే పరమార్ధం




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** సేవా బావంతోనే పరమార్ధ మని సమాజంలోని పేదల సంక్షేమంకొరకే లయన్స్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ అన్నారు.గురువారం మండలంలోని శ్యాసన్ పల్లి గ్రామంలో హనుమాన్ దేవా లయం దగ్గర లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట్ వారి ఆధ్వర్యంలో ప్రఖ్యత చిన్న పిల్లల వైద్య నిపుణులు సునీది గందె జనరల్ ఫిజీ షియన్ కార్తీక్ గందె పర్యవే క్షణలో ఉచిత మధుమేహ, చిన్నపిల్లలకు నిర్వహించిన ఉచిత మేగా వైద్యశిభిరంలో 400మందికి పైగా ప్రజలకు వైద్యం అందించి మందులు పంపిణి చేశారు ఈకార్యక్ర మంలో లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ హరి నారా యణ్ బట్టడ్ కార్యదర్శి సాయినాథ్ కోశాధికారి రాధ సదా నంద్ చారి ఆత్మరాం ఏడికే జోన్ చేర్మెన్ ఉమా కాంత్ గందె జనార్ధన్ వెంక టయ్య సురేందర్ చారి తది తరులు పాల్గొన్నారు.

## మక్తల్లో సీఎం పర్యటనకు భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



**మక్తల్ సూర్యన్యూస్:** డిసెంబర్ 01న మక్తల్ పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్న సందర్భంలో, అధికారులు భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎండీ రియాజ్, డిఎస్పీ నల్లపు లింగయ్య, సిఐ రామ్ లాల్, అదనపు కలెక్టర్ శ్రీను రెవెన్యూ లు కలిసి మక్తల్ టౌన్లోని ముఖ్యమంత్రి సమావేశ వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు ప్రజా రాకపోకల మార్గాలను సందర్శించారు. అధికారులు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని, ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవలు, పోలీసులు ముందస్తు తీసుకోవలసిన చర్యలు, ప్రజలు రాకపోకల కోసం అవసరమైన ఏర్పాట్లపై సూచనలు చేశారు.ముఖ్యంగా సమావేశ ప్రాంగణం చుట్టుపక్కల అదనపు బందోబస్తు, రూట్ మ్యాప్, పార్కింగ్ లైన్లు, హెలిప్యాడ్ వద్ద సెక్యూరిటీ వంటి అంశాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. సీఎం పర్యటనను శాంతియుతంగా, సమగ్ర భద్రతా ప్రమాణాలతో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

## సర్పంచ్ నామినేషన్లు ప్రారంభం

**రేవల్లి సూర్య న్యూస్ :** మండలంలో మొదటి విడత లోనే సర్పంచ్ ఎన్నికలు ఉన్నందున ఆయా గ్రామాలలో నామినేషన్ ల పర్వం మొదలయింది. ఈ సర్పంచ్ నామినేషన్ లు మూడు రోజులు మాత్రమే ఉంటుందని అధికారులు తెలిపారు. మొదటి రోజు గురువారం నాడు మండలంలో 9 గ్రామ పంచాయతీ స్థానాలకు గాను ఆశవహులు 12 మంది సర్పంచ్ స్థానాలకు, 8 మంది వార్డ్ మెంబర్ స్థానాలకు నామినేషన్ లు దాకాలు చేసినట్టు అధికారులు తెలిపారు

## నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ఆలంపల్లి రంగనాథ్ %ం/శీ% విజయ్ కుమార్ అనే వ్యక్తికి చెందిన కిరాణా షాపులో అంబర్ జర్ద గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించి 31,470/-రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ఆలంపల్లి రంగనాథ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మక్తల్ ఎస్పై వై. భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

## నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయనీ



**నవాబుపేట్ సూర్యన్యూస్:** పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయనీ ఆదేశించారు. గురువారం ఆమె మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్,వార్డుమెంబర్ల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తనా నియామవళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, తహసిల్దార్ మురళి,డిటి సువర్ణ,ఆర్ఐ గాయత్రి, రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్దకల్ మండలం సర్పంచుల రిజర్వేషన్లు

**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని 25 గ్రామ పంచాయతీల సర్పంచులు రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన: అడవి రావులచెరువు ఎస్సీ జనరల్, అమరవాయి జనరల్, ఎల్కూర్ ఎస్సీ జనరల్, బిజ్వారం జనరల్ మహిళ, దాసరిపల్లి బీసీ జనరల్, మేకల సోంపల్లి బీసీ మహిళ, ఉలిగేపల్లి జనరల్ మహిళ, నేతివాని పల్లి జనరల్ మహిళ, మంగంపేట జనరల్, సద్దల్లోనిపల్లి జనరల్, పెద్దపల్లి జనరల్ మహిళ, పావనం పల్లి బీసీ జనరల్, మల్దకల్ బిసి మహిళ, మద్దెల బండ ఎస్సీ జనరల్, పెద్ద తాండ ఎస్టీ జనరల్, పాల్వాయి ఎస్సీ మహిళ, విఠలాపురం ఎస్సీ మహిళ, మల్లెం దొడ్డి బీసీ మహిళ, చర్ల గార్లపాడు బీసీ జనరల్, తాటికుంట బీసీ మహిళ, శేషంపల్లి జనరల్ మహిళ, నాగర్ దొడ్డి జనరల్, కుర్తి రావులచెరువు జనరల్, పెద్దొడ్డి జనరల్, నీలి పల్లి జనరల్ మహిళ ను రిజర్వేషన్లు అధికారులు ప్రకటించారు.

## దత్త నామస్మరాలతో మారుమోగిన చిట్యాల





**మక్తల్ సూర్య న్యూస్:** దత్త నామస్మరాలతో చిట్యాల గ్రామం మారుమోగింది. మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో లక్ష్మణ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం దత్త స్వాములు, వల్లభాపురం విటల్ బాబా ఆశీస్సులతో మహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నైవేద్యం సమర్పించి మహా మంగళి హారతి గవించారు. ఎనిమిది మంది కళాబృందం వారు భజన సంకీర్తనలతో భక్తులను ఆకట్టుకుంది దత్త నామస్మరణతో గ్రామం మారుమో గింది. ఈ మహాపడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబత్రయ స్వామివారు శ్రీపాద ఛాయ శ్రీపతి స్వామి నేరడగం పచ్చిమాద్రి సిద్ధి లింగేశ్వర స్వామి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రహమత్ పాషా మారుతి గౌడ్ మాజీ సర్పంచ్ అనంతయ్య స్వాములు గ్రామ పెద్దలు దత్త స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నామినేషన్ల పర్వం పరిశీలించిన ప్రత్యేక అధికారి రాజేశ్వరి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండలంలో గురువారం 7 క్లస్టర్ గ్రామాల్లో సర్పంచి వార్డు సభ్యులకు నామినేషన్ల పర్వాని నిర్వహించారు, ఈ సందర్భంగా తెలకపల్లి కేంద్రంలో ప్రత్యేక అధికారి ఉప కలెక్టర్ రాజేశ్వరి నామినేషన్ల తీరును పరిశీలించారు అధికారులకు వివిధ సూచనలు సలహాలు చేశారు అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిపిఓ శ్రీరాములు, ఎంపీడీవో తరుణ్, ఎంపీ ఓ వెంకటయ్య, కార్యదర్శి భాస్కర్ సిబ్బంది ఉన్నారు మండల వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల కోసం 25 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా మరో ఇద్దరు వార్డు సభ్యులుగా అధికారులకు నామినేషన్ దాఖలు చేశారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : తాసిల్దార్ ప్రభాకర్



**సూర్య ఉండవెల్లి న్యూస్ :** ఈనెల 25 నుంచి ఎన్నికల కోడ్ అమల్లో ఉందని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఉండవెల్లి తాసిల్దారు ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామాల్లోనూ సర్పంచ్ ఎన్నికల్లో నిర్వహణ బాధ్యతలు అధికారుల పైన ఉన్నదని ఎన్నికల నిబంధనలు పాటించాలని వారు కోరారు. అభ్యర్థులు వాల్ పోస్టర్లు గోడకు రాతలు గుర్తులు వంటివి డబ్బుల పంపిణీ మద్యపానం తదితర వంటివి చేపట్టినట్టయితే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని వారు కోరారు. గ్రామాల్లోను ఎటువంటి గొడవలు జరగకుండా పోలింగ్ కేంద్రాల్లో 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వారు తెలిపారు. డిసెంబర్ 20 వరకు ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఉన్నతాధికారులు ఎన్నికల ఆదేశాల మేరకు అమల్లో ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల అధికారి మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న. గ్రామ పరిపాలన అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు న్యాయ సేవ అవగాహన




**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం హన్వాడ మండల కేంద్రం, వేపూరు గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే వసతి గృహవిద్యార్థినీలకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర అవగాహన కల్పించారు. విద్యార్థులకు చట్టపరమైన హక్కులు, విధులు, ఉచిత తప్పనిసరి విద్యా హక్కు చట్టం, బాల కార్మిక సమస్యలు, బాల్య వివాహ నిషేధ చట్టం, మానవ అక్రమ రవాణా (ట్రాఫికింగ్) వంటి అంశాలపై వివరించారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించే ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు చెకుముకి జిల్లా స్థాయి సంబురాలు

**పాలమూరు సూర్య న్యూస్:** చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయి సంబురాలను జిల్లా కేంద్రంలోని ఆర్విఎం సమావేశ మందిరంలో నేడు నిర్వహించనున్నట్లు జన విజ్ఞాన వేదిక మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రహ్లాద రెడ్డి, జి.వెంకటస్వాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ఉత్తమంగా ఎంపిక కాబడిన టీములు ఈ జిల్లా స్థాయిలో పాల్గొని, పరీక్షను రాయనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు.

## జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కాత్యాయని దేవిని కలిసిన ఎస్పీ డీ. జానకి

### - స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష



**పాలమూరు సూర్యన్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయిని దేవిని గురువారం రోడ్లు మరియు భావనల అతిథిగృహంలో ఎస్పీ డి.జానకి మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలను వివరించారు. అనంతరం అల్లిపూర్ గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు, భద్రతా బందోబస్తు, పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతలకుంట గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవం

### - పంచాయతీ ఎన్నికల్లో కీలక పరిణామం



**కె.టి.దొడ్డి సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. జోగులాంబ గద్వాల జిల్లా కేటీ.దొడ్డి మండలంలోని చింతలకుంట గ్రామ సర్పంచ్ ఎన్నిక పూర్తయింది. పోటీ లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవటమే కాదు గెలుపు సంబరాలు కూడా చేసుకున్నారు.ఈ గ్రామంలో సుమారుగా 2500 కి పైనే ఓటర్లు,12 వార్డులు ఉన్నాయి. అయితే, ఈ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని,అదే గ్రామానికి చెందిన కె. రాజశేఖర్ ముందుకు వచ్చారు. దీంతో పార్టీలతో సంబంధం లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందరి సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆయనను సర్పంచ్‌గా ఎన్నుకునట్లు గ్రామ పెద్దలు, ప్రజలు పేర్కొన్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన ఆయన గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. పంచాయతీ పరిధిలోని అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని ఏకగ్రీవ సర్పంచ్ రాజశేఖర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## సమాజంలో స్త్రీ పాత్ర కీలకం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** సమాజంలో స్త్రీ పాత్ర చాలా కీలకమైందని మాజీ జెడ్పీటిసి ఇందిరా దేవి పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిరంలో ఏర్పాటుచేసిన"సప్తశక్తి సంగం" కార్యక్రమంలో వక్తలు చంద్రకళతో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరాదేవి, చంద్రకళలు మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో, కుటుంబ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించడంతో పాటు, విద్య, ఆరోగ్యం, ఆర్థికం వంటి అన్ని రంగాలలోనూ పురుషులతో సమానంగా రాణిస్తూ దేశాభివృద్ధికి దోహదపడుతుంది.స్త్రీ ఆర్థికంగా ఎదగడం సమాజ అభివృద్ధికి చాలా అవసరమని, చట్టాలపైన ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు కృంగిపోకుండా ధైర్యంతో పరిష్కరించుకోవాలని, అలాగే ప్రకృతిని కాపాడుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణం తయారు చేయాలని,మన సంస్కృతి,సాంప్రదాయాలను గౌరవించి పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకుల బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలి

- మొదటి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి
- ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి
- పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్ల పరిశీలన
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన 151 సర్పంచులు, 1326 వార్డు మెంబర్ల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ నోటీస్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గురువారం జిల్లా ఎన్నికల అథారిటీ, కలెక్టర్ బాదావత్ సంతోష్ తాడూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తాడూరు గ్రామ సర్పంచ్, 12 వార్డులకు సంబంధించిన రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో చేపడుతున్న నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఆరా తీసి, ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించాల్సిన గ్రామపంచాయతీల సర్పంచులు వార్డు సభ్యుల స్థానాలకు డిసెంబర్ 11న ఎన్నికలు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. తాడూరు, తెలకపల్లి, కల్వకుర్తి, ఊరుకొండ, వెల్దండ, వంగూరు మండలాల్లని నామినేషన్ల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి అయ్యాయని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయబడింది. నేటి ఉదయం 10:30 గంటల నుండి నవంబర్ 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని, పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ప్రతిపాదకుడి సాయం మరియు నిర్ణీత రుసుము చెల్లించి నామినేషన్ దాఖలు చేయాలని సూచించారు. నవంబర్ 30న స్క్రూటినీ నిర్వహించి సాయంత్రం 5 గంటలకు చెల్లుబాటు అయ్యే నామినేషన్ల జాబితా ప్రకటించబడుతుందని నామినేషన్లు తిరస్కరణకు గురైన వారు, డిసెంబర్ 1వ తేదీన ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లపై అప్పీల్ చేసుకోవడానికి అవకాశం కల్పించడం అయింద న్నారు. డిసెంబర్ 3వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుంది మరియు అదే రోజున పోటీదారుల తుది జాబితా విడుదల అవుతుంది. డిసెంబర్ 11న గ్రామపంచాయతీల మొదటి విడత ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1:00గంట వరకు నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలు ప్రకటించబడతాయని, అదే రోజు వార్డు సభ్యులం దరూ అందుబాటులో ఉంటే ఉపసర్పంచ్ ఎన్నికను నిర్వహించబడుతుందని, లేనిపక్షంలో మరుసటి రోజు నా ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు అశోక్, హర్షవర్ధన్, తాడూరు మండల తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర అధికారులు ఉన్నారు.

# పోటీ చేసిన ప్రతి అభ్యర్థిని గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలి

### - ఎన్నికల ఇంఛార్జి పి.శ్రీనివాస్



**కోస్గి సూర్య న్యూస్:** పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి ఒక్కరినీ గెలిపించే బాధ్యత బిజెపి నాయకులు కార్యకర్తలు తీసుకోవాలని ఎన్నికల ఇంచార్జ్ పి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా గురువారం కోస్గి బీజేపీ కార్యాలయంలో నిర్వహించి న కొడంగల్ అసెంబ్లీ మండల వారి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్న కార్యకర్త లు ప్రజా ప్రతినిధులు అయ్యే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటుందని అన్నారు. అవకాశం ఉన్న ప్రతి బీజేపీ కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనీ సూచించారు. రిజర్వేషన్ కారణంగా పోటీ చేసే అవశాఖం లేని వారు గెలిపించే బాధ్యత తీసుకో వాలనీ కార్యకర్తల కు సూచించారు. బీజేపీ కార్యకర్తలు ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతా లను, ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం అని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు బాబయ్య నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కుంద్రు నర్సింలు, అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము, జిల్లా కౌన్సిలర్ సభ్యులు వర్ల ఆంజనేయులు,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రమేష్,వివిధ మండలాల అధ్యక్షులు మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రాల ఇన్చార్జులు పాల్గొన్నారు.

## విశాలాక్షి ఇండస్ట్రీస్ నూతన రైస్ మిల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం సూర్య :** మదనపురం మండల కేంద్రంలో విశాలాక్షి ఇండస్ట్రీస్ నూతన రైస్ మిల్ ప్రారంభించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని,యజమాని వాసురెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దంపతులు అనంతరం మదనపురం మండల కేంద్రంలో బెల్లం టీ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని, నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757